

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 8




# అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ప్రీ మెట్రిక్ , పోస్టుమట్రిక్ ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు .ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల విషయమై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు . జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను తక్షణమే ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, హెడ్మాస్టర్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్ , బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువ పత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని అన్నారు. స్కాలర్షిప్ల విషయమై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వారం రోజుల్లో ఉపకార వేతనాల దరఖాస్తుల అప్లోడింగ్ లో పురోగతి కనిపించాలని ఆమె ఎంఈఓ లను ఆదేశించారు. స్కాలర్షిప్ ల పై ప్రతిరోజు తనకు నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎంఈఓలు స్కాలర్షిప్ ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశించారు. ఎంఈఓల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఎంఈఓ లకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మండలంలోని దండం పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు.నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ,నిష్పక్షపాతంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని,అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే విధంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి గడువు అయినందున 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లనుమతించవద్దని,నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# గోస పడుతున్న గోపాల మిత్రలు

## 8 నెలలుగా అందని వేతనాలు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్ :**పశు సంవర్ధక శాఖలో గోపాల మిత్రలుగా పనిచేస్తున్న వారికి గత ఎనిమిది నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమావుతూ గోసపడుతున్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ పశు వైద్య సిబ్బందికి అందుబాటులో ఉంటూ పాడి రైతుల పశువులకు వైద్య సేవలు అందిస్తున్న గోపాల మిత్రలకు ప్రభుత్వంనెలకు 11 వేల 50 రూపాయల చొప్పునవేతనం చెల్లిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా1500 మంది గోపాల మిత్రులు పనిచేస్తుండగా గత ఎనిమిది నెలల చెల్లించాల్సిన వేతనాలు 13 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి . గోపాల మిత్రుల కాంట్రాక్టు రెన్యువల్ లో విషయంలో పశు సంవర్ధక శాఖ ఆర్థిక శాఖల జాప్యం ఫలితంగా గోపాలమిత్రలకు వేతనాలు అందడం లేదు. అసలు విషయానికి వెళితే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 నెలల నుంచి వీరికి వేతనాలు అందకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని1500 మంది గోపాలమిత్రలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అటు పశు సంవర్ధక శాఖ, ఇటు ఆర్థిక శాఖల నిర్వాకం కారణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా వేతనం తీసుకోకపోవడంతో తమ కుటుంచాలు పస్తులతో కాలం వెలుబుచ్చాల్సి వస్తుందని గోపాలమిత్రులు తమ



గోడువెళ్లబోసుకుంటున్నారు. గ్రామాలలో చూడి పశువుల తో పాటు సీజన్ లలో పశువులకు సంభవించే అనేక వ్యాధులను గుర్తించి చూపిస్తా అందించడంలో కష్టపడి పనిచేసేతమకు నేడు తమ కుటుంబాలను పోషించుకోవడమే కష్టమవుతుందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి గోపాల మిత్రులకు చెల్లించాల్సిన వేతనాలు ఇప్పించడంతోపాటు వేతన చెల్లింపు పద్దతిలో మార్పు తెలుసుకొని రావాలని గోపాల మిత్రుల కోరుతున్నారు.

### రెన్యువల్ కాలేదని నిలిచిన వేతనాలు..

పశుసంవర్దక శాఖ పరిధిలో గౌరవ వేతనం తీసుకుంటూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న దాదాపు 1500 మంది గోపాల మిత్రులకు (మిగతా వార్త 2వ పేజీలో)

# బ్యాంకు, కుల ధ్రువీకరణ పత్రాలు నామినేషన్ల పరిశీలన వరకు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో బ్యాంకు ఖాతా, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం ఆమె తిప్పర్తి మండలంలో (మిగతా వార్త 2వ పేజీలో)

# సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా



**కోదాడ,మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఒక ఎస్ఐ. వివరాలలోకి వెళితే కోదాడ మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన దళిత బిడ్డ పులి వెంకటేశ్వర్లు 37 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో కానిస్టేబుల్ దగ్గర నుండి సేవలు అందిస్తు ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొంది కోదాడ పట్టణ ఎస్ఐగా పని చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఇటీవల రిజర్వేషన్లు ప్రకటించగా తన స్వగ్రామమైన గుడిబండ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో సర్పంచ్ గా పోటీచేసి గెలిచి గ్రామసేవకై పునరంకితం అవ్వాలని నిర్ణయించుకొని మరో ఐదు నెలలు ఉద్యోగ సర్వీస్ ఉండగానే రాజీనామా చేసి ఎన్నికల పోటీకి సిద్ధమయ్యాడు. పులి వెంకటేశ్వర్లు నిర్ణయాన్ని పోలీసు ఉన్నతాధికారులు గ్రామస్తులు అభినందిస్తున్నారు. కాగా పులి వెంకటేశ్వర్లు ఉద్యోగానికైతే రాజీనామా చేసి ఎన్నికల పోటీకి సిద్ధమయ్యాడు.కానీ ఏ పార్టీ తరపున పోటీ చేసేది ఇంకా ప్రకటించలేదు.

# కుమ్మరులు రాజకీయంగా ముందుకు రావాలి

**బీబీనగర్,మేజర్,న్యూస్:**కుమ్మరులు అభివృద్ధి చెంది రాజకీయంగా ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం బీబీనగర్ మండల 34 గ్రామాల సర్వసభ్య సమావేశం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా దేవరుప్పల కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి మల్లేష్,కోశాధికారి నెల్లుట్ల చంద్రవాస్,గౌరవ అధ్యక్షులు జిల్కపల్లి బసవయ్య,ఉపాధ్యక్షుడు సిలివేరు కిషన్,కార్యదర్శి నెల్లుట్ల బాలకృష్ణ,ప్రచార కార్యదర్శి అల్లాదుర్గం రాజశేఖర్,ఉద్యోగ విభాగం అధ్యక్షుడు జిల్కపల్లి వెంకటేష్ యువత విభాగం అధ్యక్షుడు దేవరప్పల పృథ్వీరాజ్,యువత విభాగం ప్రధాన కార్యదర్శి మరిపడిగ శ్రీనివాస్ వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు కొలిచెలిమి రాజు,రాజకీయ విభాగం అధ్యక్షుడు కొలిచెలిమి శ్యామ్,మీడియా విభాగం అధ్యక్షులు నెల్లుట్ల శ్రీశైలం కార్యవర్గ సభ్యులు నర్రూరి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లుగా మన కుమ్మరులు ఎక్కువ శాతం పోటీ చేసే విధంగా ప్రేరణ చేయాలని,వారికి యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం పూర్తి సహాయ



సహకారాలు అందిస్తుందని అన్నారు. అదేవిధంగా కుమ్మర్లు అన్ని రంగల్లో రాణిస్తూ అభివృద్ధి చెందాలని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు వంగూరి రాజు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం,జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్,కార్యదర్శి తాడూరు బాల శంకర్, సహాయ కార్యదర్శులు అల్లాదుర్గం రమేష్, ప్రచార కార్యదర్శి గుమ్మడెల్లి భాస్కర్, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరు సత్యం,కార్యవర్గ సభ్యులు శనిగారం నరసింహ, బొమ్మలరామారం కన్వీనర్ బేతాళ గాంధీ శ్రీనివాస్,బీబీనగర్ కుమ్మర కులస్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం..



**మేజర్ న్యూస్, పీఏ పల్లి:** మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఏడి రాజారాం అన్నారు మండలంలోని అక్కంపల్లి బ్యాలెన్స్ రిజర్వాయర్లో శనివారం నాడు 11 లక్షల 84 వేలచాప పిల్లలను వదిలామని ఆయన చెప్పారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు మత్స్యకారులు చేపల పెంపకం వాటి ఉపయోగంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు కార్యక్రమంలో ఎఫ్ డి ఓ మారయ్య బాష్పాక పవన్ కుమార్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ మల్లయ్య కార్యదర్శి శ్రీను పాల్గొనగా చాపల పిల్లలను ఏకేబిఆర్లో వదిలిన కార్యక్రమం మత్స్యకారులకు సమాచారం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి అసలు 11 లక్షల 84 వేల చేప పిల్లలు వదిలారా అనే అనుమానమును మత్స్యకారులతో పాటు ఈ ప్రాంత ప్రజలు అనుమానంవ్యక్తం చేస్తున్నారు.

## చెక్ ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చిలుకూరు మండల విద్యార్థులు జిల్లా ఫస్ట్




**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన, బాలే బోయిన రవి, శ్రీరామ్,పి. చైత్ర,లు ప్రధమ స్థానం సాధించినట్లు పాఠశాల జిహెచ్ఎం, ఏ. కరుణాకర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు, పుట్టపాక అంజయ్య, తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు ప్రతి సంవత్సరము విద్యార్థులలో సైన్స్ ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తారు. హరి ఆయన అన్నారు. మా పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్,తో పాటు క్రమశిక్షణ, ఆటలు, ఆడించటం, ద్వారా ప్రతి సంవత్సరము మా పాఠశాల విద్యార్థులు, పరీక్ష ఏదైనా జిల్లాలో ప్రథమ స్థానం సాధిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన కేంద్రం వారు ఉపాధ్యాయులని, విద్యార్థులను అభినందించారు.

## బొల్లం నాగలక్ష్మిమహేష్ నామినేషన్ దాఖలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బొల్లం నాగలక్ష్మి మహేష్ శనివారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ తాటి శ్రీనివాసులకు అందజేశారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**చిట్యాల,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను నేరడ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మిర్యాల వెంకటేశం శనివారం తెలిపారు డిసెంబర్ 11 జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామంలోని ప్రజలు ఆలోచించి మీ అమూల్యమైన ఓటును తనకు వేసి గెలిపించినట్లయితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షాదివస్



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** దీక్షా దివస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పైలాన్ కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా జరుపుకున్నారు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి, సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్, సయ్యద్ మక్షుద్ , మునావత్ లక్ష్మణ్ నాయక్, చంద్రమౌళి నాయక్, నకిరేకల్ సైదులు, ఎల్ దేశనాయక్, కాంపల్లి రామస్వామి, దాసరి హనుమంతు, పల్లవోలు శ్రీను, మంద శాంత, ఎం ఎంకోజి, సిరికొండ మధు, షేక్ రఫీ, షేక్ షరీఫ్, షేక్ నజీర్, షేక్ గని, పి శివ నాగులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చివరిరోజు ప్రధాన పార్టీల నామినేషన్లు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మేజర్ గ్రామపంచాయతీ నార్కట్ పల్లి శనివారం ఆఖరి రోజు కావడంతో నామినేషన్ ఉత్సవంగా జరిగాయి. నామినేషన్ సమర్పణ చివరి రోజు వరకు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, సిపిఐఎం ,స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొదట నన్ను ప్రకటించినదని అభ్యర్థి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ( మాజీ సర్పంచ్ ) నామినేషన్ వేశారు. అదేవిధంగా మేజర్ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేరిపోతుల భరత్ గౌడ్, తన పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన వేశారు.

## గోస పడుతున్న గోపాల మిత్రలు

(మొదటి పేజీ తరువాయి)

నెలకు 11వేల 50 రూపాయల చొప్పున 13 కోట్ల రూపాయలు ఇంకా వెండింగ్ లో ఉన్నాయి. ప్రతిసారి గోపాల మిత్రులకు వేతనాల చెల్లింపులు జాప్యల జరుగుతున్నప్పటికీ ఈసారి ఏకంగా ఏప్రిల్ నుంచి వేతనాలు పెండింగ్ లో ఉండటం గమనించదగిన విషయం. అయితే ఈసారి గోపాల మిత్రుల వేతనాలు మరింత ఆలస్యం అయ్యేందుకు ప్రత్యేక కారణం ఉందని తెలుస్తోంది. తమ సేవలను ఏటేటా రెన్యువల్ చేయాల్సి ఉండగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పశు సంవర్ధక శాఖ ఆర్థిక శాఖ ఉదాసీన వైఖరి కారణంగా ఎనిమిది నెలల రెన్యువల్ ప్రక్రియ పెండింగ్ లో పడిపోయిందని దీని కారణంగా గత ఎనిమిది నెలలుగా గోపాల మిత్రులకు వేతనాలు అందరి పరిస్థితి నెలకొందని గోపాలమిత్రలు ఆరోపిస్తున్నారు. 2025 -26 ఆర్థిక సంవత్సరం గోపాల మిత్రుల రెన్యువల్ ప్రక్రియకు ఈ నెలలోనే అనుమతి లభించిందని అధికారులు చెబుతుండగా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికీ గోపాల మిత్రుల వేతనాల చెల్లింపు ఫైలు వెళ్లిందని. ఆర్థిక శాఖకు వెళ్లిన ఫైల్ అక్కడ అనుమతి పొంది తిరిగి వెనక్కు వచ్చి వేతన బిల్లులు మంజూరయ్యేందుకు ఎన్ని నెలలు పడుతుందో తెలియని పరిస్థితి నెలకొందని గోపాల మిత్రులు తమగోడును వెల్లబో సుకుంటున్నారు.

**25 ఏళ్లుగా సేవలందిస్తున్న గోపాల మిత్రలు..**

పశుసంవర్ధక శాఖలో పశువైద్యశాలకు పశుపోషకులకు అనుసంధానంగా ఉంటూ గోపాలమిత్రలు గత 25 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. గ్రామాలలోని పశువులకు టీకాలు వేయడం మొదలు కృత్రిమ గర్భాధారణ, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో స్థానిక పశువైద్యులకు సాయం చేయడంతో పాటు నట్టల నివారణ మందుల పంపిణీ అంత్రాక్స్ బ్రుసే లాసిన్ లాంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు టీకాలు వేయడం, పశు వైద్య శిబిరాల ఏర్పాటు విషయంలో మండల పశువైద్యాధికారికి చేదోడు వాదోడుగాఉంటూసేవలందిస్తున్నారు. అంతేకాకుండా పశుపులు, జీవాలకు అత్యవసర సమయాలలో చికిత్సలకు వెళ్లేది కూడా గోపాల మిత్రలే.2000 సంవత్సరం నుంచిదాదాపు ఏడేళ్ల పాటు గోపాల మిత్రులు ఎలాంటి వేతనాలను తీసుకోకుండా నిస్వార్థంగా ఉచితంగాసేవలను అందించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలిసారి గోపాల మిత్రులకు నెలకు 1200 గౌరవేతనం ఖరారు చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం తాము చేస్తున్న పనికి తగ్గ వేతనం అందడం లేదని గోపాలమిత్రలు చెబుతున్నారు. దీనికి తోడు తాము నెలల తరబడి వేతనాలకోసంఎదురుచూడాల్సి వస్తుందని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం తమ సర్వీసులను క్రమబద్ధీకరించే అంశాన్ని పరిశీలించాలని గోపాల మిత్రలు అభ్యర్థిస్తున్నారు.

**సామాజిక భద్రతకు నోచుకొని గోపాలమిత్రలు..**

గత ఎనిమిది నెలలుగా వేతనాలు లేక కుటుంబాలు గడవడమే కష్టమైపోతుందని 20 ఏళ్లగా పశుసంరక్షణ కోసం పనిచేస్తున్న మాకు ఉద్యోగ భద్రత లేకపోగా సామాజిక భద్రత సైతం లేదని అత్యవసర సమయాలలో పశువులకు వైద్యం చేసేందుకు వెళ్లి అనేక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు ఎన్నిసార్లు జరిగాయని ప్రభుత్వానికి పలుమార్లు మొరపెట్టుకున్నప్ప టికీ ఫలితం లేకుండా పోతోందని పశువులతో పాటు మమ్ముల్ని కాపాడుకోవడం ముఖ్యమని ప్రభుత్వం గుర్తించినప్పుడే మా కష్టాలు తీరుతాయని గోపాలమిత్రలు అవేదన చెందుతున్నారు.

## బ్యాంకు, కుల ధ్రువీకరణ పత్రాలు నామినేషన్ల పరిశీలన వరకు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

తిప్పర్తి ,మామిడాల, పజ్జూరు గ్రామ పంచాయతీలలో మొదటి విడత నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, అభ్యర్థులకు సమస్యలు ఎదురైతే హెల్ప్ డెస్క్ ద్వారా సూచిస్తున్న వివరాలు,తదితరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఒక అభ్యర్థి ఎన్ని సెట్లు నామినేషన్ వేస్తున్నారో వాటిని భద్రపరచాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలన్నారు.వచ్చిన నామినేషన్లన్నిటిని టీ- పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులు నామినేషన్ సమయంలోకుల ధ్రువీకరణపత్రాలు సమర్పించ లేకపోతే డిక్లరేషన్ ఫామ్ లో గెజిటెడ్ సంతకంతో సమర్పించి, కరెంట్ అకౌంట్ లేనట్లైతే పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ఇచ్చి నామినేషన్ల పరిశీలన లోపు ధ్రువీకరణ, బ్యాంక్ అకౌంట్ పత్రాలును అందజేయాలనిచెప్పారు. మొదటి విడత నామినేషన్ల సమర్పణకు శనివారం చివరి రోజైనందున ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి మాత్రమే అనుమతి ఇచ్చి నామినేషన్లు తీసుకోవాలని చెప్పారు.ఐదు గంటల తర్వాత అందరూ 100 మీటర్ల దూరంలో ఉండే విధంగా పోలీసులు గ్రామపంచాయతీ ముందు భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘర్షణలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, ఆర్ ఐ. ధ్రువ అర్జున, కృష్ణ తదితరులు, ఉన్నారు.

# దీక్షా దివస్‌కు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి మిర్యాల గూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో 200 కార్ల లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లి సమావేశం లో పాల్గొన్నారు. అంతకుముందు దీక్షా దివస్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న భారీ వాహన శ్రేణిని మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు జెండాఊపిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీ మోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్ధార్థ,ఎండి. మగ్దూం పాషా, ఎండి. ఇలి యాస్ ఖాన్, ఎండి. మజీద్, ఎండి. షోయబ్, పశ్య శ్రీనివాస్ రెడ్డి,మన్నెం శ్రీనివాస రెడ్డి, పూనాటిలక్ష్మీనారాయణ, గుడిసె దుర్గ ప్రసాద్, ముబిన్, జహం గీర్ ,బొడ్డు నందకిషోర్ , ఎలుగుబెల్లి నాగరాజు, జన్నపాల కిరణ్, రెడబోతు సంతోష్ రెడ్డి, సాదినేని స్రవంతి శ్రీనివాసరావు, సాదినేని నాగేశ్వరరావు, సందేశ్ అంజన్ రాజు, రమావత్ చంటి నాయక్, ఐల వెంకన్న గౌడ్, కోల నాగరాజు, ఐలేని రామకృష్ణ, నరేష్, బంటు నాగయ్య, ధరావత్ సీతారాం నాయక్ , దశరద నాయక్, రవి నాయక్, తిరుమలగిరి వజ్రం, అన్నపర్తి గంగాధర్, నూనె రవికుమార్, వడ్డేపల్లి శ్రీనివాస్ ,పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎర్రమళ్ళ దినేష్, కుర్ర చైతన్య, పద్మ శెట్టి కోటేశ్వరరావు, వింజం శ్రీధర్ ,కొమ్మన పట్టాభిరామ్, పందిరి వేణు ,కంచి సత్యనారాయణ, గంగుల బిక్షం యాదవ్, మస్తాన్, దోనేటి సైదులు, లింగంపల్లి చిరంజీవి, ఖలీల్, కనకయ్య ,దైద వెంకటేష్, కోల రామస్వామి, బలే ఆయోధ్య, అశోక్ ,నేరెళ్ల శివ, బంటు దుర్గయ్య, నాగరాజు, నర్రా ముకేష్ చౌదరి, గయాజ్, ఆసిం, ఇమ్రాన్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండు మంజుల నామినేషన్ దాఖలు



**ఆత్మకూర్ (ఎం) మేజర్ న్యూస్:** మండలంలోని పల్లెర్ల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బిజెపి సిపిఐ మిత్రపక్షంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండు మంజుల నరసింహ గౌడ్ కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతాతనని గ్రామ ప్రజలకు మాటిస్తున్నాను ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడితే నరేందర్ గుప్తా తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి సోలిపురం నరసింహారెడ్డి సోలిపురం ప్రతాపరెడ్డి ఏలురి సుదర్శన్ బిజెపి పార్టీ అధ్యక్షులు సిపిఐ పార్టీ కార్యదర్శి మిత్రపక్ష పార్టీల నాయకులు ఎద్దుల మల్లారెడ్డి సోలిపురం లింగారెడ్డి సోలిపురం నరసింహారెడ్డి పొడుగు వెంకటేశం లోడి ఆనందు లోడి బద్రి పల్లెర్ల మదిరె సిద్దాపురం నాయకులు గండు పాపులు ఏనుగు మల్లారెడ్డి జంగం బిక్షపతి స్వామి పాల్గొన్నారు.

## సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:** సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల్లో సిపిఎం బల పర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శనివారం నాడు పిట్టంపల్లి సర్పంచ్ అభ్యర్థి గా మెట్టు ప్రణయ నామినేషన్ కార్యక్రమం లో ఆయన పాల్గొని, మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయ కులు మెట్టు పరమేష్, మెట్టు నర్సింహ్,లడే రాములు,బాతరాజు గోపాల్, శేఖర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షుడిగా చెన్నబత్తిని బుడ్డ యాదగిరి



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర సంచారజాతుల మందుల కుల సంఘం ఉపాధ్యక్షుడిగా రెండవసారి భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన చెన్నబత్తిని బుడ్డ యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఆయన నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు సింగజోగి శ్రీనివాస్ అందజే శారు. చెన్నబత్తిని బుడ్డ యాదగిరి మాట్లాడుతూ సంచార జాతుల అభ్యున్నతికి వారికి చేస్తున్న సేవకి రాష్ట్ర సంఘం గుర్తించి తనకు రెండోసారి పదవిని ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరగంటి రమేష్, జనరల్ సెక్రెటరీ వివేకానంద,సోషల్ మీడియా ఇన్చార్జ్ సింగ జోగి గిరి, యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు సారయ్య తదితరులు ఉన్నారు.

## నోముల వెంకటమ్మ నామినేషన్



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** పల్లెర్ల గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ పార్టీ కార్యకర్తలతో గ్రామ ప్రజలతో మిత్రపక్షమైన సిపిఎం పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా తిరిగి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు ఈ సందర్భంగా అభ్యర్థి వెంకటమ్మ మాట్లాడుతూ పల్లెర్ల గ్రామంలో మంచినీటి వసతి వీధిలైట్లు రోడ్లు మురుగు కాలువలు తదితర గ్రామానికి సంబంధించిన సమస్యలను నెరవేరుస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మండల మహిళా నాయకులు నాయిని శశికళ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి వంటిపెంటి గోపాల్ రెడ్డి నాయిని రామ్ రెడ్డి జమ్ముల కృష్ణారెడ్డి లోడి రాజేందర్ గౌడ్ నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి అశోక్ రెడ్డి గుణవేణి మల్లయ్య సైదులు స్వామి పెసరకాయల నరసింహారెడ్డి నూతన వార్డు మెంబర్లు మండల యూత్ నాయకులు దండు నవీన్ మల్లేష్ అంబోజు నాగయ్య నోముల దేవయ్య లోడి మచ్చగిరి మంగ శ్రీనివాస్,మంగ, రజిత పాల్గొన్నారు.ద

## జీడిమడ్ల నిర్మల నామినేషన్ దాఖలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జీడిమడ్ల నిర్మల దశరథ శనివారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి తో కలిసి రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. గ్రామ ప్రజలు నమ్మకం ఉంచిన ప్రతి అభివృద్ధి వాగ్దానాన్ని వెదిరే బ్రదర్స్ సహాయ సహకారాలతో నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి స్థానిక నాయకులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన చిన్న కాపర్తి మాజీ సర్పంచ్



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పలువురు భారతీయ జనతా పార్టీలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో చిన్నకాపర్తి మాజీ సర్పంచ్ గంగాపురం భాస్కర్ గౌడ్ ,మునుగోటి లింగయ్య, దేవరకొండ కృష్ణమాచారి ,మామిడి సత్యనారాయణ, కొండ లక్ష్మయ్య ,మాధగోని శేఖర్ గౌడ్ ,గంగాపురం నరేందర్ ,తిరుమల దాస్ సైదులు, గురిజ గణేష్ తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన వారు అవుతారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల మార్క్స్ భవనంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ప్రజల మధ్య సోదర ఐక్యభావం ఏర్పడాలని గ్రామాల అభివృద్ధి జరగాలని, ప్రజల సౌకర్యాలు కొరకు నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను సర్పంచ్ ఎన్నికలలో గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం,పోసనబోయిన హుస్సేన్ తంగెళ్ల వెంకట చంద్ర, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, చందాల బిక్షం,షేక్ ఖాసిం సిద్దుల వెంకటయ్య, ఎల్లంశెట్టి వీరస్వామి మాదూరి నరసింహాచారి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. తాసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ,ఎస్సై చలికంటి నరేష్ బృందంతో కలిసి ప్రతి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల్లో నీటి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, భద్రతా ఏర్పాటులు వంటి మౌలిక వసతులపై సమగ్రంగా ఆరా తీశారు. ఎన్నికల రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేయాలని అధికారులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**చట్ట విరుద్ధమైన ప్రలోభాలకు పాల్పడే వారిపై చర్యలు చేపట్టాలి**

**హై కోర్ట్ అడ్వకేట్ కంచర్ల నిశాంత్ కుమార్**



**నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా, వార్డు సభ్యుడుగా పోటీ చేసే అభ్యర్థులు తప్పుడు ప్రచారం, చట్ట విరుద్ధమైన ప్రబోవా లకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదినికి, నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్ మెంట్ అండ్ సోషల్ జస్టిస్ చైర్మన్,హైకోర్టు అడ్వకేట్ కంచర్ల నిశాంత్ కుమార్ సాగర్ శనివారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ గ్రామ సమావేశాల రికార్డులు, వ్యక్తుల ఆపిడవిట్ లను క్షుణంగా పరిశీలించాలని ఈసీని కోరారు.అభ్యర్థుల ఉపసంహరణ వివరాలపై నిఘా ఉంచి, ఏకగ్రీవమైన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయనీ అభ్యర్థుల ఏకగ్రీవాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.డబ్బు,బెదిరింపులు ఒత్తిడి చేసి ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలను రద్దుచేయాలన్నారు. పోలీసులు, వీడియోగ్రఫీ ద్వారా ప్రతిష్ట భద్రత కల్పించి,పటిష్టమైన నామినేషన్ల స్వీకరణ చేయాలన్నారు.క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులను తొలగించాలి.మధ్యవర్తుల ,బ్రోకర్ల, ప్రమేయం లేకుండా పటిష్టమైన చర్యలు చేపపట్టి,రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు వేలం పాటల నివారించడానికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. పారదర్శకత పాటించకుంటే ప్రజాస్వామ్య సంక్షోభం ఏర్పడుతుందన్నారు.దోపిడీ నిర్బంధం,ప్రలోభం వంటి అనైతిక వ్యవహారాలపై చట్టపరంగా చర్యలు చేపట్టి,నేరపూరిత అవకతవకలను నిరోధించి,పాల్పడిన వ్యక్తులపై చట్టపర్యమైన చర్యలు చేపట్టి శిక్షించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన అధికారులు,వేలంపాటకు సహకరించిన అధికారులకు,డబ్బు చెల్లించిన అభ్యర్థులను,బ్రోకర్లను మధ్యవర్తులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని ఈసీకి ఫిర్యాదు చేశారు.

## నామినేషన్ వేసిన రామిడి వెంకట్ రెడ్డి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిడి వెంకట్ రెడ్డి శనివారం సర్పంచి అభ్యర్థిగా యరగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు మాజీసర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య బలపరిచారు. ఆయనతోపాటు ప్యానల్ వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు.

## పోటీలో ఉంటా..



**చిట్యాల,మేజర్ న్యూస్:** నేరడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, ప్రజాస్వామ్యం అంటేనే పోటీ అని, ప్రజలకు మేలు చేయాలంటే పోటీ ఉండాల్సిందేనని భారతీయ జనతాపార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాసోజు శంకరాచారి అన్నారు. తాను బరిలో దిగుతున్నానని, కచ్చితంగా పోటీ చేస్తున్నానని తెలిపారు.

## అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులను పోటీలో నిలబెడతాం



**గుండాల, మేజర్ న్యూస్:** గుండాలమండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పింగళి విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు వారి గ్రామాల్లో సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేయాలని నిర్ణయించడం జరిగింది.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కామటి గారి కృష్ణ అన్ని గ్రామ పంచాయతీల్లో అన్ని సర్పంచులు వార్డు నెంబర్లల్లో పోటీ చేయాలని నాయకులు దిశా నిర్దేశం చేశారు. మోటకొండూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు వాళ్లు కైవసం చేసుకొని కాషాయ జంట ఎగరవేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి మండల ప్రబారి గుజ్జ సోమనర్సయ్య, ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి ,జిల్లా జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య మండల్ మండల్ జనరల్ సెక్రెటరీ తోటకూరి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు వెంపటి సురేష్ బుక్క చంద్రశేఖర్ మండల మేకిన్ ఇండియా కార్యక్రమం మండల కన్వీనర్ జక్కుల రామచంద్ర యాదవ్ కార్యదర్శి పంజాల బాలరాజు కుక్కల కృష్ణ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు యమగానిబాలయ్య కాలి శీను కొఠారిరుద్రయ్య నరేష్ గార్లపాటి రంగారెడ్డి కంచర్ల నవీన్ రెడ్డి మాజీ జనరల్ సెక్రెటరీ గంగాపురం రమేష్ కొమ్మాయిపల్లి బూత్ అధ్యక్షులు తండ్ర యాదగిరి బీజేవైఎం అధ్యక్షులు సింగారం సోమరాజు ఎర్రగుళ్ల నరసింహ లగ్గాని యాదగిరి లగ్గాని యాదగిరి మల్లారెడ్డి ఎలిమినేటి ఎల్లయ్య ఆంజనేయులు దయాకర్ ఆవుల సాయి తేజ కోడల రవి రాములు గంగాపురం బూత్అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## తాటిపాముల సర్పంచ్ అభ్యర్థిగా బోయపల్లి కిషన్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ గా బోయపల్లి కిషన్ శనివారం తొండ క్లస్టర్ లో నామినేషన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 14 సంవత్సరాలుగా పలు ఛానల్ లో జర్నలిస్ట్ గా పని చేస్తూ,గ్రామ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలు అందిస్తూ, గ్రామంలోని ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధి ఏకైక లక్ష్యం గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ సహాయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు తీసుక పోవడం లో తనవంతు పాత్ర పోషించానన్నారు.తాటిపాముల గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ సహాయంతో గ్రామంలోని ప్రతీ గల్లీ లో సిసి రోడ్లు నిర్మించానన్నారు. నన్ను భారీ మెజారిటీ తో గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తారని బోయపల్లి కిషన్ ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించి, మండలంలోనే తాటిపాముల గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానాని కిషన్ తెలిపారు. నన్ను బలపరిచి, నాకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప స్వాములకు శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో అయ్యప్ప పూజ నిర్వహించారు.అయ్యప్ప స్వాములు,శివ స్వాములు, ఆంజనేయ స్వాములు ఈ పూజకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వాములు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, ఐల శ్రీను గురుస్వామిలచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు.

## పోచంపల్లికి సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లి కి అదనపు బస్సులతో పాటు సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలని శనివారం హైదరాబాదులోని ఆర్టీసీ ఎండి వై.నాగిరెడ్డిని పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పర్యాటక గ్రామంగా ఉన్న పోచంపల్లికి బస్సుల కొరతతో పర్యాటకులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అదనప బస్సులతోపాటు సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడక రమేష్ ,బిజిలి కుమార్ ,సీత కృష్ణ , భారత గిరి వాసు, తడక విష్ణుదాస్, పెండం పాండు రంగం, కడవేరు వెంకటేశం,గుండు ఉప్పలయ్య, సీత జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని క్రీడో శాంతినికేతన్ ప్లే స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ పదవులను అలంకరించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు సుధా ,లలిత ,సంధ్య ,శారద , నవనీత,జ్యోతి ,కేత ,దివ్య ,రవళి ,రమ్య, అనూష ,మాధవి ,లక్ష్మి, దీపిక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ కల్పన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రికుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా దరావత్ కల్పన శనివారం వెలిశాల క్లస్టర్ లో నామినేషన్ వేశారు. తండా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్న మమ్ములను ప్రజలు అధిక మెజారిటీ తో గెలిపిస్తారాని ధీమా వ్యక్తం చేశారు.

## సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

**అనంతగిరి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ధరావత్ ఝాన్సి రాణి,సైదులు ఓ ప్రకటన ద్వారా కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడుగుజాడల్లో, ద్మావతి రెడ్డి నేతృత్వంలో నమ్ముకున్న జెండాను విడవకుండా అనేక సేవలు అందించామని తెలిపారు.ఈసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజలు నమ్మకం ఉంచి ఆశీర్వదించాలని కోరారు.

# దీక్షా దివస్ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు




**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దీక్ష దివస్ అంటేనే చరిత్ర 29 నవంబర్ 2009 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు తెలంగాణ రాష్ట్రం కోసం మన ఉద్యమ నేత చావో రేవో అంటూ సమర శంఖారావం పూరించిన రోజు ఈరోజు ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య బీజం పడిన రోజు దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి గదరా కిషోర్,బూడిద బిక్షమయ్య గౌడ్ ,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి పరామర్శ



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని జాతీయ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం మాదిగ, లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల వీరేష్ కుమార్ లు శనివారం పరామర్శించారు. కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం రాజేష్ తల్లి లలితతో మాట్లాడి రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రాజేష్ మృతికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి దప్పు మల్లయ్య, దావీదు, మోషె, విశ్వనాథ్,కాశెట్టి కుమార్, సిద్ధు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, ఏపూరి సత్యరాజు,కుక్కల కృష్ణ , బచ్చలకూరి వెంకన్న, మేరిగా రామారావు, సోమపంగు సురేష్, జంగంపల్లి శ్రీను, పాముల శ్రావణ్ పాల్గొన్నారు.

## జోరుగా పంచాయితీ ఎన్నికలకు నామినేషన్లు



**కనగల్ మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ రెండవ సాధన ఎన్నికలు 2025 కనగల్ మండల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ జోరుగా శనివారం కొనసాగింది. గ్రామపంచాయతీ కనగల్ వన్, కనగల్లు తుర్కపల్లి, అమ్మగూడెం, ఎం గౌరారం గ్రామాల నుంచి కాంగ్రెసు, టిఆర్ఎస్, బిజెపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామా పత్రాలను అధికారులకు అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లు ఎవరు గెలుపు వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 8వ వార్డు సీతవానిగూడెంలో శనివారం మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామల సుధాకర్ రెడ్డి, సామల రాజిరెడ్డి ,గంగాదేవి మహేష్ యాదవ్ ,భానుచందర్ ,అరవింద్ ,బుగ్గరాజు ,భాను తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు యాదగిరి నామినేషన్



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** శివన్నగూడ నీలకంఠ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి శనివారం గ్రామ ప్రజలతో భారీ ర్యాలీగా వెళ్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ నామినేషన్ దాఖలుచేశారు. అంతకుముందు గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో రాపోలు యాదగిరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, రంగారెడ్డి, ముడిగా నరసింహ, మూరె నరసింహ, ఇరగదిండ్ల సత్తయ్య, ప్యానల్ వార్డు మెంబర్లు గ్రామ యువత ప్రజలు తదితరులు ఉన్నారు.

## నల్ల కండువాలతో నిరసన



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ తో కార్మికుల హక్కులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనని నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల పట్టణంలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్ ను అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు పోరాటం చేసి 29 కార్మిక చట్టాలను సాధించుకున్నారన్నారు కార్మికుల హక్కులకు రక్షణగా ఉన్న చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని విమర్శించారు. ఈచట్టాలతో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కార్పొరేట్ల సంస్థలకు లాభాలు చేస్తున్నారని విమర్శించారు. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్ వంటి సౌకర్యాల్లో కేంద్రం కోత పెట్టిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు వెంకట్, చింతల ఈశ్వరయ్య, దోమకొండ మనోజ్, దేవులపల్లి వెంకటాచారి,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నిత్య కళ్యాణం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వీకెండ్ సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపట్టింది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపించింది.. దర్శన క్యూలైన్స్,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడారు.ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రామపంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 14 నుండి నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల అధికారులకు శిక్షణకార్యక్రమం మిర్యాలగూడ పట్టణంలోని రైతువేదికలో శనివారంనిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతం గా నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య తో నిర్వహించామని శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య , మండల పంచాయతీ అధికారి రమేష్ మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్ రావు ,సిబ్బంది ఫిరోజ్, వలం పట్ల పోచయ్య పాల్గొన్నారు.

## కంపెనీ చార్జింగ్ లైట్లు బహుకరణ

**హాలియా, మేజన్ న్యూస్:**




హాలియా మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ బల్మూరి శ్రీశైలం గౌడ్ తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా ఆమె చదువుతున్న మహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో కంపెనీ ఛార్జింగ్ లైట్లు బహుకరించారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ జ్యోతిబా బాలిక గురుకుల పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా నామినేషన్ వేసిన జర్నలిస్ట్

**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కోలా రమేష్ శనివారం తొండ క్లస్టర్ లో సర్పంచ్ గా నామినేషన్ వేశారు. సీనియర్ జర్నలిస్ట్ గా ఎన్నో సేవలు అందిస్తూ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాకు గ్రామ ప్రజలు మెజారిటీతో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.



# డిసెంబర్ 3న హైదరాబాదులో జర్నలిస్టుల మహాధర్నా



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడాన్ని నిరసన వ్యక్తం చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ వద్దఉన్న రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నిర్వహించే మహా దర్నాకు జర్నలిస్టులు నల్గొండ జిల్లా నుండి పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే ( ఐ జేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని కృష్ణారెడ్డి ఆరోపించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో నిర్వహించే మహాధర్నకు జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల పాత్రికేయులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను విజయవంతం చేయాలని గార్లపాటి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ అభ్యర్థిగా గాసిరామ్ నాయక్ నామినేషన్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ సర్పంచ్ అభ్యర్థిగా ధీరావత్ గాసిరాం నాయక్ శనివారం దాతర్ పల్లి లోని నామినేషన్ కేంద్రంలో నామినేషన్ వేశారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా ధీరావత్ సురేష్, ధీరావత్ రేణుక మోహన్ , ధీరావత్ మౌనిక రమేష్ , .ధీరావత్ భూలి నర్సింహా , ధీరావత్ విజయ రాజు , ధీరావత్ కమల కిషన్ లు నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో అజ్మీరా మాను, ధీరావత్ జాగీర్, రణధీర్, మంగ్యా, భరత్, నర్సింహా, శంకర్, అజ్మీరా కిషన్, శ్రీను, పాల్గొన్నారు.

## సిద్ది సముద్రం తండాలో అందరూ సర్పంచ్‌కే ప్రాధాన్యత..



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** గుండెపురి క్లస్టర్ లో సిద్ధి సముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా శనివారం అందరూ నామినేషన్ దాఖలు చేశారు. సిద్ధి సముద్రం తండాలో ఆరు వార్డులు ఉండగా వార్డులకు ఎవ్వరు కూడా నామినేషన్ వేయకుండా సర్పంచ్ అభ్యర్థులుగా ధరావత్ సునీత, జ్యోతి, కౌసల్య, సుజాత మరో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఆ తండాలందరూ సర్పంచ్గానే నామినేషన్ వేస్తున్నాడంతో అందరి దృష్టి ఆ తండా వైపు మళ్లీంది. వార్డు నెంబర్లు లేకుండా సర్పంచ్‌కే పోటీపడుతున్నారని చర్చించుకుంటున్నారు.

## బెడ్ షీట్స్ పంపిణీ



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలం లోని పాటిమట్ల గ్రామంలో బుల్లితెర నటి, బిగ్ బాస్ 9 పోటీదారు తనూజ సహకారంతో రాజా మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75 మంది వృద్ధులు, వితంతువులకు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ షోలో ఆమె విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాజమాత ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎంపీడీవో



**అనంతగిరి, మేజర్ న్యూస్:** సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలునామినేషన్ పోలింగ్‌కేంద్రాలను ఎంపీడీవో హరిసింగ్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావుతో కలిసి శనివారం పరిశీలించారు. 20 గ్రామపంచాయతీ పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్,పోలింగ్ కేంద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. టర్లు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకుఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నాన్నారు.

## ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండఆర్డీవో కార్యాలయంలో దేవరకొండ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు దేవరకొండ పరిధిలో గల చెరువులు, కుంటలు మా సొసైటీలో పరిధిలో ఉన్నవి కానీ రజకులు,నాయనోని కుంటలో ,చేప పిల్లలు పోశారు. మా సొసైటీలో ఉన్న గుంటలలో వేరే కులస్తులు సంబంధం లేదు. అని రజక కులస్తులు కుంట మాది అని దౌర్జన్యం చేస్తున్నారు. గతంలో 2024 లో మా దగ్గర అన్ని పేపర్లు ఉన్నాయని అన్నారు కానీ ఇంతవరకు మత్స్యకార సొసైటీకి చూపించలేదు. మత్స్యకార వాళ్ళ కులవృత్తులకు భగ్నం కలిగిస్తున్నారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కొప్పరి శంకరయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాస మల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, జింకల రవి, ఎ. విజయ్, వెంకటయ్య, జింకల మధు, శ్రీను, నీలం వెంకటయ్య, నగేష్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండలంలోని ఖైతపురం, ఎల్లగిరి, ఎల్లంబావిలోని ప్రభుత్వ పాఠశాలల్లో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు జయంత్ కుమార్, శివ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి మందులుపంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అనిత, విజయ, శ్రీనివాస్,దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి:జడ్పీ సీఈవో శోభారాణి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. శనివారం ఆమె భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ఎన్నికల షెడ్యూల్‌ను కచ్చితంగా అనుసరించి, సామగ్రిని భద్రంగా ఉంచాలని, ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగాతమ విధులను నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. భాస్కర్ , సూపరింటెండెంట్ ఎ. సత్యనారాయణ రెడ్డి , ఎం పి ఓ మహ్మద్ మజీద్ , ఎంఈఓ ప్రభాకర్ , ఆర్ఓ ,ఏఆర్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చిన్న చిన్న తప్పులు ఉంటే తిరస్కరించడం సరికాదు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలనాధికారి జగన్ మోహన్ కి వినతి పత్రం అందజేశారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు మణికంఠ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు ఓటర్ కార్డులో ,ఆధార్ కార్డులో చిన్న చిన్న మార్పులు ఉండడం వల్ల వారిని తిరస్కరించడం సరికాదనిచిన్నచిన్న మార్పులను చూసి చూడనట్టుగా చూడాలని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం తరఫున అధికారులను కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి బీజేవైఎం నాయకులు గజ్జి నరేష్ తోటకూర వెంకటేష్ భువనగిరి సిద్దు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా సింగపంగ స్వప్న నరేష్ నామినేషన్



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోనీ కల్వకుంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సింగపంగ స్వప్న నరేష్ శనివారం నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి అర్చక స్వాములు నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు.

# పాలెం తండాలో దారుణ హత్య

**నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన ఉదంతం**
**చంపి ఊరు పక్క బావిలో పడవేసిన నిందితుడు**
**మృతురాలు భర్త శ్రీను ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు...**



**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం పాలెం తండా గ్రామంలో దారుణ హత్య జరిగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం . నాలుగు రోజుల తర్వాత ఇది వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.. మృతురాలు భర్త శీను ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు .. చింతపల్లి మండలం పాలెం తండా కు చెందిన సభావత్. జ్యోతి మృతి చెందింది. గత నాలుగు రోజుల క్రితమే సభావత్. రాజు అనే నిందితుడు రాళ్లతో తలమీద కొట్టి చంపి బాయిలో పడేసనట్లు తెలిపారు. శనివారం ఉదయం బాయిలో నుంచి ఫైర్ ఇంజన్ సాయంతో బయటకు తీశారు. అనంతరము అంబులెన్స్లో పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి శవాన్ని తరలించారు. మృతురాలు జ్యోతి తల్లి నేనావత్. బోడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి తెలిపారు.ఈ సంఘటన స్థలాన్ని దేవరకొండ డిఎస్పి .ఎం.వి.శ్రీనివాస్ రావు పరిశీలించారు .మృతురాలు బంధువులు అంబులెన్స్ కు అడ్డు చెప్పడంతో పోలీసులు నచ్చచెప్పి న్యాయం చేపిస్తామని హామీ ఇచ్చారు. జ్యోతి పుట్టి పెరిగింది బోటి మీద తండాలో. పాలెం తండా తోపాటు, బోటిమీద తండాలో విషాదఛాయలు నెలకొన్నాయి. రెండు గ్రామాల ప్రజలు చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. జ్యోతి కి న్యాయం చేయాలని వారు కోరారు.., నాంపల్లి ,మల్లెపల్లి సిఐలు డి .రాజు, నవీన్ కుమార్, చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి ,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. సంఘటన స్థలానికి గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థిగా జేరిపోతుల కరుణాకర్



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జేరిపోతుల కరుణాకర్ తో శనివారం తన నామినేషన్ ను దాఖలు చేయించి నట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రజలతో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్,ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,మాజీ సర్పంచ్ బీరకాయల జ్యోతి అనిల్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు గొప్ప లింగా రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరుప్పల బాల య్య దానబోయిన బొందయ్య మండల కాంగ్రెస్ నాయకులు, ఎర్రోజు బిక్షపతి చారి,జుగుంటి మల్లేష్ యాదవ్, గుంటి ఆంజనేయులు,జిట్ట కిషన్ యాదవ్ ,గొప్ప కొండల్ రెడ్డి, గా జే మల్లేష్ ధ్యాన బోయిన నరేష్,దార్ల దుర్గయ్య, జేరిపోతుల చంద్రయ్య, నవీన్ రాజు,మాతయ్య, పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పై అవగాహన సదస్సు



**చిలుకూరు, మేజర్ న్యూస్:**చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో చిలుకూరు పోలీసు, జిల్లా పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నియామవళి ఎన్నికల ప్రాముఖ్యతను, ప్రజలకు అర్థమయ్యేలా పోలీస్ కళాబృందం కళాకారులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరిచారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి దడుచుకోవాలని ఎన్నికల సమయంలో తగాదాలు, పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని, గ్రామాలు ఎన్నికల విషయంలో బజ్జి చరిత్రను కలిగి ఉండాలని, ప్రలోభాలకు గురికా వద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రతాప్ లింగం, ఎస్సై, సురేష్ రెడ్డి చిలుకూరు పోలీస్ సిబ్బంది,పోలీస్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, గురులింగం, సత్యం, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**రామన్నపేట, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపెల్లి గురుకుల పాఠశాలలో పొగాకు రహిత సమాజం కార్యక్రమంలో భాగంగా హెచ్జి ఓజి, గోపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మునిపంపుల ఆధ్వర్యంలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల అమ్మాయిలకు జనంపల్లిలో పొగాకు,దాని ఉత్పత్తులు గుట్కాజర్ధపాను వాడటం వలన నోటికాన్సరూ గొంతుకాన్సర్, ఊ పిరితిత్తుల కాన్సర్ టిబి, గుండె జబ్బులు బీపీ, షుగర్ వ్యాధులు వస్తాయని యువత పొగాకు, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటుపడి మత్తు లో మునిగి పోతున్నారు.పొగాకు రహిత యువతగా,పొగాకు రహిత సమాజం తయారు చేయవలసిందిగ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజ, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సంకినేని



**తుంగతుర్తి మేజర్ న్యూస్:** తుంగతుర్తి గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మల్లెపాక సాయిబాబా మరియు వార్డు సభ్యుల నామినేషన్ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరైనారు. కార్యక్రమంలో సంకినేని రవీందర్ రావు,సంకినేని వరుణ్ రావు , బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగ´రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్,జిల్లా నాయకులు ఉప్పుల లింగయ్య, సైదులు, నరేందర్, నరేష్, కిరణ్, అంబటి రమేష్, శ్రీనివాస్,బిక్ష%శీ%, రఫిక్, సాయికృష్ణ మధు, నరేష్, గిరి,సైదులు, సుధాకర్, మల్లయ్య, లింగయ్య, సోమన్న పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు సందర్భంగా సర్పంచ్, వార్డు మెంబర్ లకు నామినేషన్ స్వీకారణ కార్యక్రమం లో భాగంగా శనివారం తొండ క్లస్టర్ ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ కే నరసింహ లు నామినేషన్ స్వీకరణ్ తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి హరి ప్రసాద్, ఎంపీడీవో లాజరు,

## 8 క్లస్టర్ కేంద్రాలు ఏర్పాటు

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 రెండవ విడతలో భాగంగా మాడ్గులపల్లి మండలంలోని 28 గ్రామపంచాయతీ లలోని సర్పంచులు వార్డు సభ్యులు నుంచి నామినేషన్ దాఖలు పత్రాలను స్వీకరించేందుకుగాను 8 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికలఅధికారులు తెలిపారు.మండలంలోని ఎన్నికలలో పోటీ చేసే సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల నుంచి నేటి నుంచి డిసెంబర్ 2 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు 8 క్లస్టర్ గ్రామ పంచాయతీ కేంద్రాలలో సర్పంచులకు , వార్డ్ మెంబర్లకు సంబంధించిన నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు డిసెంబర్ 3న నామినేషన్ లను పరిశీలించి చెల్లు బాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించడంజరుగుతుందన్నారు. ఏదేనిఅప్పీల్ చేసుకునేందుకు డిసెంబర్ 4 చివరి తేదీకాగా అప్పీల్ పరిష్కరణకు చివరి తేదీ 5 గా ఎన్నికల అధికారులుతెలిపారు. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేది డిసెంబర్ 6 అని పోటీ చేయు అభ్యర్థుల జాబితాను అదేరోజు ప్రచురణనుచేయడం జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## మంగ సత్యనారాయణ నామినేషన్

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మంగ సత్యనారాయణ శనివారం దాతర్ పల్లి గ్రామంలోని నామినేషన్ కేంద్రంలో నామినేషన్ వేశారు. తాను మల్లాపురంలో పెద్ద ఎత్తున విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## నెమ్మాది జ్యోతికి పిహెచ్డీ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన నెమ్మాది జ్యోతి పట్టుదలతో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ మంజుల ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి పురస్కారం పొందారు నిరుపేద కుటుం బం నుంచి చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ చదువుతూనే జ్ఞానంతోనే ఆత్మగౌరమని వారు అన్నారు ఈ సందర్భంగా కల్వచెరువు గ్రామంలోని వారి బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**హాలియా, మేజర్ న్యూస్:** అనుముల మండలం, చింతగూడెం గ్రామానికి చెందిన సింగం కిరణ్ కుమార్, నామ ప్రవీణ్, నామ నర్సింహా కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించిన లినాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కదిరి కొండల్, కూరాకుల నరసింహ, పిల్లి వెంకటేశ్వర్లు, పల్లెబోయేనా గోవింద్, కడారి లింగయ్య తదితరులు ద

## దత్తాయపల్లి ఉన్నత పాఠశాల సందర్శన



**తుర్కపల్లి ,మేజర్ న్యూస్:**తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలను శనివారం రోజున స్టేట్ చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ కమీషన్ సభ్యురాలు గోగుల సరిత సందర్శించినట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## త్రిపురారం కాంగ్రెస్ అభ్యర్థిగా జానయ్య

**త్రిపురారం మేజర్ న్యూస్:**త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్లంపల్లి జానయ్య ను ప్రకటించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చంద్రారెడ్డి, నర్సిరెడ్డి,భరత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, జాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.